క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ



నాగరాజు, ఎస్‌ఐ

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం ఎస్‌ఐగా డి. నాగరాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, నే రాల అదుపునకు, అక్రమ ఇసుక తరలింపును అరికట్టడానికి కృషి చేస్తానన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న రాములు

చౌటుప్పల్ : పద్మశాలీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్‌లో శుక్రవారం సామాజిక వైద్యాధికారి బడుగు శ్రీరాములు విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. కార్యక్రమంలో గోశిక బాలనర్సింహ, గోశిక నర్సింహ, బడుగు బాలరాజు, గోశిక బాలరాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

మోత్కూరు : ఈ నెల 7న భువనగిరిలో నిర్వహించనున్న కార్మిక గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేషం అన్నారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని మార్కెట్ యార్డులో సభకు సంబంధించిన కర పత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కూరెళ్ల రాములు, పట్టణ కన్వీనర్ కూరెళ్ల నరసింహ, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు శ్రీను, హమాలీ సంఘం నాయకులు స్వామి, పరమేష్, మహేష్, కళ్యాణ్, భాష, రాములు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

యాదగిరిగుట్ట రూరల్: దైవచింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని బీజేపీ రాష్ట్ర నాయకుడు సుధగాని హరిశంకర్ గౌడ్ అన్నారు. మండలంలోని తాళ్లగూడెం గ్రామంలో జరుగుతున్న దుర్గమ్మ, కంఠమహేశ్వర, బొడ్రాయి పండుగ ఉత్సవాల్లో ఆయన పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బూత్ అధ్యక్షులు బత్తిని మహేష గౌడ్, సుధగాని కరుణాకర్, దుర్గాప్రసాద్, సాయికుమార్, ప్రవీణ్, అర్జున్, కిరణ్, పూర్ణచారి, భువనచంద్ర పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కార్యదర్శి ఎం.అడివయ్య అన్నారు. శుక్రవారం ఆ సంఘం ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మురళి, స్వామి, ఇంజ పద్మ, లలిత, అంజన్, కొముర‌య్య రాఘవులు, ఎల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్‌ఎస్

చౌటుప్పల్ : కార్యకర్తలకు అండగా బీఆర్‌ఎస్ ఉంటుందని ఆ పార్టీ చిన్నకొండూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు చెక్క శ్రీనివాస్ అన్నారు. ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన చెక్క బాలకిషన్ కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించారు. గ్రామశాఖ ఆధ్వర్యంలో రూ. 1లక్ష ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దోర్నాల గజేందర్, దోర్నాల సత్తిబాబు, బండ్ల భాగ్యమ్మ, బోయిని నర్సింహ, బండ్ల శ్రీకాంత్, శివకుమార్, చెక్క రాములు, జంగయ్య, కిష్టయ్య, శ్రీశైలం, స్వామి, నరేష్, శివ, వెంకటేష్, శివకృష్ణ ఉన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

తుర్కపల్లి: మండలంలోని వీరారెడ్డిపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ బీకూనాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల శ్రీవాణి వెంకటేశ్, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహా రెడ్డి, నర్సింహులు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ముత్యాలు, నల్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలి



గుండాల : నిరవధిక సమ్మెలో పాల్గొన్న గ్రామ పంచాయతీ సిబ్బంది

గుండాల : మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ సిబ్బంది శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సమ్మె చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శేఖర్, రాములు, ప్రభాకర్, పరశురాములు, గిరిబాబు, శ్రీను, మల్లయ్య, యాదయ్య, మతిన్, శ్రీను పాల్గొన్నారు.

మోత్కూరు : తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్మికులు స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో శుక్రవారం సమ్మెకు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సూరారం భాస్కర్, వి.సుదర్శన్, ఎస్.పరశురాములు, పి.యాదయ్య, టి.మల్లేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

నత్తనడకన రహదారి విస్తరణ

- డబుల్ లేన్‌గా చౌటుప్పల్ – సంగెం రోడ్డు
- నాలుగు నెలల క్రితం శంకుస్థాపన
- ముందుకు కదలని పనులు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



చౌటుప్పల్- సంగెం రోడ్డు



రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి (ఫైల్)

చౌటుప్పల్ : డబుల్ లేన్‌గా విస్తరిస్తున్న చౌటుప్పల్ – సంగెం రహదారి పనులు ముందుకు కదలడం లేదు. 13.2 కిలో మీటర్ల ఉన్న ఈ సింగల్ రోడ్డును రెండు వరుసలుగా మార్చేందుకు సెంట్రల్ రోడ్ ఫండ్ నుంచి రూ.18కోట్లు మంజూరయ్యాయి. రోడ్డు విస్తరణ పనులకు గత ఏడాది డిసెంబర్‌లో మంత్రి జగదీశ్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. నాలుగు నెలలు గడిచినా పనుల్లో పురోగతి కనిపించడం లేదు. పెద్దకొండూరు శివారులో కల్వర్టు పనులు తప్ప మరెక్కడా పనులను ప్రారంభించలేదు. అసలే సింగిల్ రోడ్డు కావడం, నిత్యం రద్దీగా ఉండడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

పనులు ఎక్కడి నుంచి ప్రారంభిస్తారు?

రెండు వరుసలుగా విస్తరణ జరుగనున్న ఈ మార్గంలో చౌటుప్పల్, చిన్నకొండూరు, పెద్దకొండూరు, తమ్మలోనిబావి, సంగెం గ్రామాలు ఉన్నాయి. తమ్మలోనిబావి మినహా మిగతా మూడు గ్రామాల్లో రోడ్డుకు ఇరువైపులా పలు నిర్మాణాలు ఉన్నాయి. ఇందులో ముఖ్యంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో జాతీయ రహదారి నుంచి జెడ్పీ ఉన్నత పాఠశాల దాటేంత వరకు రోడ్డుకు ఇరువైపుల ఇళ్లు, దుకాణ సముదాయాలు ఉన్నాయి. కాగా డబుల్ రోడ్డు విస్తరణకు రోడ్డు మధ్య నుంచి ఇరువైపులా 33ఫీట్లుగా నిర్ణయించారు. కొలతల ప్రక్రియను సైతం పూర్తి చేశారు. నిర్మాణాలను ఎంత వరకు కూల్చివేయాలో తెలిసేలా గుర్తులు చేశారు. పట్టణ కేంద్రంలోని చిన్నకొండూరు చౌరస్తా నుంచి స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల వరకు సుమారుగా 1.5కిలోమీటర్ల దూరం ఇళ్లు, దుకాణ సముదాయాలు అత్యధికంగా ఉన్నాయి. రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న నిర్మాణా లు తొలగించాల్సి ఉండడంతో సంబంధిత యజ మానులు ప్రత్యామ్నాయం చూపాలని అధికారులు, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు. దీంతో పట్టణ కేంద్రంలో పనులు ఎక్కడి నుంచి ప్రారంభిస్తారన్న విషయంలో ఇప్పటికీ స్పష్టత రావడం లేదు. దీనికి తోడు వచ్చేది వర్షాకాలం కావడంతో పనులు మరింత ఆలస్యం జరిగే అవకాశాలు ఉన్నాయి.

త్వరగా పనులు పూర్తి చేయాలి



చౌటుప్పల్ నుంచి సంగెం మార్గంలో ప్రస్తుత రద్దీకి అనుగుణంగా డబుల్ రోడ్డు ఎంతో అవసరం. తమ గ్రామంలో కల్వర్టుల పనులు మొదలయ్యాయి. ఆలస్యం చేయకుండా పూర్తిస్థాయిలో పనులు చేపట్టి వేగంగా పూర్తి చేయాలి. ప్రస్తుతం సింగిల్ రోడ్డుపై ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. విస్తరణ పూర్తయితే ప్రయాణం సులువుగా మారడంతోపాటు ప్రమాదాలను నివారించవచ్చు.

–కాయితి రమేష్‌గౌడ్, సర్పంచ్, పెద్దకొండూర్

కల్వర్టు పనులు ప్రారంభమయ్యాయి



చౌటుప్పల్ నుంచి సంగెం గ్రామం వరకు డబుల్‌రోడ్డు విస్తరణ ప్రారంభమయ్యాయి. మూడు రోజుల క్రితమే కల్వర్టు పనులను ప్రారంభించాం.చిన్నకొండూరు, పెద్దకొండూరు గ్రామాల వద్ద బ్రిడ్జీలను నిర్మించాల్సి ఉంది. పనుల్లో వేగంగా పూర్తి చేయించే విధంగా చర్యలు తీసుకుంటాం.

–లింగయ్య, ఆర్‌అండ్‌బీ ఏఈ

కనులపండువగా కల్యాణ మహోత్సవం



తుర్కపల్లి : కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

తుర్కపల్లి: మండలంలోని వెంకటాపూర్ గ్రామ శివారులో ఉన్న వెంకటగిరి పైన లక్ష్మీనర్సింహ్మస్వామి బ్రహోత్సవాల్లో భాగంగా శుక్రవారం వేదమంత్రోచరణాలతో శ్రీలక్ష్మీనర్సింహా స్వామి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యాదాద్రి దేవస్థానం నుంచి ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలను దేవస్థాప చైర్మన్ నర్సింహా మూర్తి సమర్పించారు. అనంతరం ఉత్సవ మూర్తులకు కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. కల్యాణోత్సవంలో పాల్గొన్న యాదాద్రి ఈఓ నరేందర్‌రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి బోరెడ్డి అయోధ్యరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ సుధాహేమేందర్‌గౌడ్, బీజేపీ నాయకులు పడాల శ్రీనివాస్, హరిశంకర్‌గౌడ్, గట్టు నిఖిల్‌ను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్, జెడ్పీవైస్ చైర్మన్ బీకునాయక్, రమాకాంత్‌శర్మ, నర్సింహారెడ్డి, నర్సింహులు, ఎంపీటీసీ బోరెడ్డి వనజహనుమంత్‌రెడ్డి, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ ఉమాదేవి, కర్రె రాజుకుమార్, కల్లూరి వెంకటేనర్సింహా రెడ్డి, రవి, శ్రీనివాస్‌రెడ్డి పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శుక్రవారం శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమలో ఆలయ చైర్మన్ నారబోయిన వెంకటేశం, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



ధాన్యాన్ని పరిశీలిస్తున్న నారాయణ రెడ్డి

వలిగొండ : తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నాగారంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలతో ధాన్యం తడిసి రైతులు తీవ్ర సమస్యలు ఎదురుకుంటున్నారన్నారు. ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో కనీస వసతులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కనతాల అశోక్ రెడ్డి, పాలు నాగయ్య,వంగాల నాగార్జున, సత్తయ్య పాల్గొన్నారు.

వైభవంగా బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు



ఆత్మకూరు (ఎం) : బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు



రామన్నపేట : ఆలయ ఆవరణలో హోమం నిర్వహిస్తున్న భక్తులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం బొడ్రాయికి పసుపు, కుంకుమతో మహిళలు జలాభిషేకం చేశారు. గౌడ కుల సంఘం ఆధ్వర్యంలో శ్రీకంఠమహేశ్వర స్వామికి బోనాలు సమర్పించారు. ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బొడ్రాయి ప్రతిష్ఠాపనకు రూ. 50వేలు, శ్రీకంఠమహేశ్వర స్వామి విగ్రహా ప్రతిష్ఠాపనకు రూ. 55వేలు విరాళాన్ని బీజేపీ రాష్ట్ర నాయకులు సూదగాని హరిశంకర్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవిత, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, రైతు సమితి మండల కో ఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, ఉప సర్పంచ్ నవ్య, మాజీ సర్పంచ్‌లు బీసు చందర్ గౌడ్, యాస లక్ష్మారెడ్డి, గౌడ సంఘం అధ్యక్షుడు పంజాల నర్సయ్య, నాయకులు గడ్డం దశరథ గౌడ్, పరకాల నర్సయ్య,నాతి రాజు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మైలారంలో బొడ్రాయి పండుగ

బొమ్మలరామారం : మండలంలోని మైలారం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా నాభిశిలను గ్రామంలో ఊరేగింపు చేసి జలాభివాసము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్లకొండ అరుణ ఆనంద్,నాయకులు మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మచ్చ తిరుపతి గౌడ్, సుదర్శన్ గౌడ్, బుడుమ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభం

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. అర్చకులు చెన్నరాయుడు, చిన్నవెంకటేశ్వర్లు వెంకటకృష్ణమాచార్యుల గోపాలచార్యులు, కేశవాచార్యుల అర్చకబృందం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సింహ, కిష్టయ్య, భిక్షం, యాదయ్య, రాములు, సామేలు,సురేందర్, శ్రవన్, లక్ష్మన్, కృష్ణ, కార్తీక్, రాజు పాల్గొన్నారు.

చెన్నకేశవ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు



హోమం నిర్వహిస్తున్న వేదపండితుడు

వలిగొండ : మండలంలోని ఆరూర్‌లో గల శ్రీ భూనీలా గోదా సమేత చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి స్వామివారికి తిరుకల్యాణాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్టెడి జయమ్మ జనార్దన్ రెడ్డి, జెడ్పీటీసీ వాకిటి అనంత రెడ్డి, మర్రి వెంకటేశం, బుర్ర నర్సింహ, బండ నరేష్, మోదాల జగన్, లక్ష్మణ్ , వేదపండితులు శేషాచార్యులు, శ్రావణ్ కుమార్, కృష్ణమాచార్యులు , పవన్ కుమార్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బస్టాప్ ఏర్పాటు చేయాలి

భువనగిరిటౌన్ : పట్టణంలోని టీచర్ కాలనీ అండర్‌పాస్ వద్ద బస్టాప్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ కాలనీ వాసులు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు వెల్లంకి పురుషోత్తంరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ప్రభాకర్, జనార్దన్, రామయ్య, మల్లేష్, బాల్‌రెడ్డి, జ్ఞానప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

చౌటుప్పల్ : మండలంలోని లక్కారం గ్రామానికి చెందిన బద్రి వెంకటేశంకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. 40వేల చెక్కును శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాశం కృష్ణ, ఆకుల యాదిరెడ్డి, లక్ష్మయ్య, ఈదయ్య, స్వామి, వెంకటేశం, లింగస్వామి, దాసు పాల్గొన్నారు.

సతీష్‌రాజ్‌కు పరామర్శ

యాదగిరిగుట్ట: కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కల్వకొలను సతీష్‌రాజ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్నాడు. శుక్రవారం సతీష్‌రాజ్‌ను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య కలిసి పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ చీర శ్రీశైలం, కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్, బాలరాజుగౌడ్, బందారపు భిక్షపతిగౌడ్, నర్సింహగౌడ్, హరీష్, సాంబేష్, ముత్యాలు పాల్గొన్నారు.

నేడు గిరిజన ఆత్మీయ సమ్మేళనం

తుర్కపల్లి: మండలంలోని మాధాపూర్ గ్రామంలో శనివారం గిరిజన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ బీకూనాయక్, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహా రెడ్డి, నర్సింహులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ మహేందర్‌రెడ్డికి సన్మానం

మోత్కూరు : నూతన సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించిన మహేందర్‌రెడ్డిని శుక్రవారం మోత్కూరు రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ అలీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ అసోసియేషన్ కార్యదర్శి బండారు వేణు, సమీర్, కారుపోతుల వెంకన్న, బయ్యని రాజు, అన్నెపు నరసింహ, దామరోజు సోమలింగాచారి, మహ్మద్ ఖాసీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకాష్‌గౌడ్‌కు ..

యాదగిరిగుట్ట: మండలంలోని పెద్దకందుకూర్ ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ పరిశ్రమలో జరిగిన అగ్రిమెంట్‌లో అధికంగా జీతం రూ.6,220 జీతం పెంపునకు కృషి చేసిన ఐఎన్‌టీయూసీ పరిశ్రమ అధ్యక్షుడు ఆర్.ప్రకాష్‌గౌడ్‌ను శుక్రవారం ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు సుడుగు జీవన్‌రెడ్డి, ప రిశ్రమ కార్మికులు సన్మానించారు. కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ రాజిరెడ్డి, సిద్దయ్య, సీహెచ్ రాజు ఉన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని సుందరయ్య కాలనీకి చెందిన వల్లాల రామకృష్ణను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాదె లక్ష్మీనారాయణ పరామర్శించారు. నిత్యావసర సరుకులు, 25 కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకన్న గౌడ్, మహేష్, కృష్ణ, వెంకన్న, పరమేష్ పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి

చౌటుప్పల్ : ఈ నెల 12న పట్టణ కేంద్రంలో నిర్వహించనున్న రొడ్డ అంజయ్య వర్ధంతి సభను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ తెలిపారు . శుక్రవారం పట్టణ కేంద్రంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గుంటోజు శ్రీనివాస్‌చారి, బాలయ్య, సాలయ్య, రాపోలు పద్మ, బాలరాజు, రమేష్ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలపై ఉద్యమించాలి

సంస్థాన్ నారాయణపురం: భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ఉద్యమించాలని సీఐటీయూ నాయకులు సుక్క వీరయ్య, కొంగరి మారయ్య అన్నారు. మండలంలోని జనగాం గ్రామంలో శుక్రవారం సీఐటీయూ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మంచాల లింగస్వామి, చంద్రయ్య, ఏసు, మంచాల ఐలయ్య, బైకని మల్లేష్, గణేష్, కృష్ణ, మల్లేష్ తదతరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జేపీఎస్‌ల నిరవధిక సమ్మె



వలిగొండ : తమ పిల్లలతో కలిసి సమ్మెలో పాల్గొన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు



బీబీనగర్: సమ్మెకు మద్దతు తెలుపుతున్న గూడూరు నారాయణరెడ్డి

భువనగిరి : తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం కొనసాగింది. సమ్మెకు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మాయ కృష్ణ, చంద్రయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె శుక్రవారం కొనసాగింది. సమ్మెకు జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, చొల్లేరు సర్పంచ్ బీరయ్య సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వెంకటరమణ, నరేష్, అనురాధ, రోజా, రామచంద్రు, రాజేష్, ఉబేష్, గణేష్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం కొనసాగింది. సమ్మెకు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్, మండల కార్యదర్శి కనకయ్య మద్దతు తెలిపారు.

చౌటుప్పల్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మెకు శుక్రవారం డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు సంఘీభావం తెలిపారు. కార్యదర్శులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె మధుకృష్ణ, పల్లె శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులకు సంఘీభావం

బీబీనగర్: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మెకు శుక్రవారం బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాట్లోళ్ల శ్యామ్‌గౌడ్, సురకంటి జంగారెడ్డి పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం కొనసాగింది. సమ్మెలో జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షుడు బోయిన వెంకటేష్, మండల కమిటీ అధ్యక్షుడు కే అమరేందర్, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ మమత, సుభాష్, పాండు, నరేష్, లక్ష్మి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, గంగారాం, శ్రీశైలం, సీహెచ్ సతీష్, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాజాపేట : జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం కొనసాగింది. సమ్మెకు ఉప సర్పంచ్ గంధమల్ల నర్సింహులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు నవీన్, భాస్కర్‌రెడ్డి, రాజమహేందర్ రెడ్డి, బిర్రు పవన్, గుజ్జ ఉమేష్, చక్రిధర్, స్వర్ణ, మమత, మౌనిక, జ్యోతి, దేవమణి, సిద్దు, నజీర్, సంపత్, లక్ష్మణ్, వెంకటేశ్, గాంధీ పాల్గొన్నారు.

గుండాల : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె శుక్రవారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో కె.శ్రీనివాసాచారి, ఎం.రాజు, బాలలక్ష్మి, ప్రియాంక, విజయ, సరిత, మౌనిక, రాజు, రమేష్, సైదులు, నూరోద్దిన్, మధు, రామ్‌నాయక్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం కొనసాగింది. సమ్మెలో కుశంగల భాను, హానుమాన్, వెంకటరమణ, పద్మజ సురేంద్ర నాథ్, రమాదేవి, స్వప్న, మల్లేష్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలో జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం కొనసాగింది. కుటుంబ సభ్యులతో కలిసి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మెలో పాల్గొని తమ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్, నజీర్, శ్రీనివాస్, శివ, రమేష్, హుస్సేన్ ,నవనీత,కవిత,అశ్విని లక్ష్మి, రేణుక, స్వప్న, జలంధర్, లింగస్వామి, సాయి పాల్గొన్నారు.

మోటకొండూర్: జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం కొనసాగింది. సమ్మెకు ముత్తిరెడ్డిగూడెం సర్పంచ్ ఆడెపు విజయ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కొక్కల శ్రీనివాస్, నందాల సాయికుమార్, కోటేశ్వర్‌గౌడ్, భూమండ్ల స్వాతి, చిన్నుసోఫియా, ప్రత్యూష, శశిధర్‌రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్‌చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె శుక్రవారం కొనసాగింది. సమ్మెకు టీపీసీసీ రాష్ట్ర నాయకుడు ఇటికాల చిరంజీవి మద్దతు తెలపారు. ఈ కార్యక్రమంలో జేపీఎస్‌ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కంచుగట్ల కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ రమేష్, జోజి, అంజయ్య, బొమ్మగాని లక్ష్మయ్య, లింగాల నర్సిరెడ్డి, రవీందర్‌రావు, నరేష్, వెంకటేష్, శ్రీశైలం, గిరిబాబు, చంద్రశేఖర్ , స్వామీ ,ఉదయ్, శైలజ భాగ్యలక్ష్మి, అనిత పలువురు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సమ్మెను విరమింపజేయాలి

మోత్కూరు : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె ప్రభుత్వం విరమింపజేయాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలన్నారు.

రాష్ట్రంలో అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యం



కంటి పరీక్షలు చేయించుకుంటున్న ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, సర్పంచ్ మన్నె పద్మారెడ్డి, ఉపసర్పంచ్ తిరుమలేశ్, ఎండీ మక్బూల్, సుధాకర్, ప్రభాకర్, కన్నెమోని దానయ్య, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కంటి వెలుగు శిబిరం

మోటకొండూర్: మండలంలోని వర్టూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా వైద్యులు విజయ్, మోసెస్ మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరంలో 556 మందికి పరీక్షలు నిర్వహించి 238మందికి కంటి అద్దాలు అందించటంతో పాటు 50మందికి ఆపరేషన్ అవసరమని గుర్తించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ సుదగాని సత్తమ్మ, నెమ్మాణి స్వప్న, రామదాసు, యాకయ్య, నవ్య, ఐలమ్మ, నర్సయ్య పాల్గొన్నారు.


పెంచికల్‌పహాడ్ చెరువుకు నీరందించాలి



కాల్వను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

భువనగిరి : కాళేశ్వరం కాల్వకు తూము ఏర్పాటు చేసి మండలంలోని పెంచికల్‌పహాడ్ చెరువుకు నీరందించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. శుక్రవారం గ్రామ ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన కాల్వను పరిశీలించారు. చెరువును నింపితే సుమారు 800 ఎకరాలు సాగులోకి వస్తుందన్నారు. చెరువును కాళేశ్వరం నీటితో నింపకపోతే కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, సర్పంచ్ సిలువేరు పుష్పాఎల్లయ్య, ఉప సర్పంచ్ గడ్డం కొండల్‌రెడ్డి, నాయకులు చిన్నం సత్యనారాయణ, పోశయ్య పాల్గొన్నారు.

కారల్ మార్క్స్ జయంతి



కారల్ మార్క్స్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

మోత్కూరు : మోత్కూరు పట్టణంలోని కేఆర్ భవనంలో సీపీఐ ఆధ్వర్యంలో కారల్ మార్క్స్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు చేడె చంద్రయ్య, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాశికంటి లక్ష్మీనర్సయ్యలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మోత్కూరు మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, చాపల అంజయ్య, పులకరం మల్లేష్, వెంకటేశ్వర్లు, నాగయ్య, ప్రశాంత్, వీరస్వామి పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకనే అసత్య ఆరోపణలు

భువనగిరి : పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో రూ. 70 కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు చేశారన్నారు. అనుభవం అవగాహన లేకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి బీర్ల అయిలయ్యకు లేదు'

యాదగిరిగుట్ట: ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి బీర్ల అయిలయ్యకు లేదని బీఆర్‌ఎస్ పట్టణ సెక్రటరీ పాపట్ల నరహరి, రైతు బంధు కన్వీనర్ పేరబోయిన సత్యనారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆలేరు అభివృద్ధికి ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని యాత్రలు చేపట్టినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బూడిద ఐలయ్య, పట్టణ యూత్ అధ్యక్షుడు ముఖ్యర్ల సతీష్ యాదవ్, బీఆర్‌ఎస్ నాయకులు కీసరి బాలరాజు, పసుల బాలయ్య, కొన్యాల నర్సింహారెడ్డి, గౌటి సదానందం, శివరాత్రి మహేష్, క్రాంతి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇళ్లు ఇవ్వాలి

రాజాపేట : అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలని, ఇంటి నిర్మాణం కోసం రూ. 3లక్షలు అందివ్వాలని సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మంగ నర్సింహులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మేడే ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు పోశెట్టి, శ్రీనివాస్, రామచంద్రం, రాధమ్మ, రాజు, కృష్ణవేణి పాల్గొన్నారు.